
*శ్రీ సచ్చిదానంద సద్గురు సాయినాథ్ మహరాజ్ కీ జై!!*
*సద్గురు సాయినాథుని శరద్బాబూజీకీ జై!!*

# గురుకృప

గురో పినతి మీ కరీ హృదయ మందిరీ యా బసా! సమస్త జగహే గురు స్వరూప చీ ఠసో మానసా!
కరో సతత సత్కృతీ మతి హిదే జగత్పావనా!

జన్మదిన సంచిక



ఓ సద్గురూ! నాహృదయ మందిరంలో నిలచి ఈ సమస్త జగత్తంతా సద్గురు స్వరూపంగా భాసించేటట్లు చెయ్యి! ఎప్పుడూ జగత్కళ్యాణ కార్యాలు చెయ్యాలనే సద్బుద్ధిని ప్రసాదించు!

సంపుటి:4 సంచిక:1 త్రైమాసిక పత్రిక డిసెంబరు - 2000

# సాయివంటి దైవంబు లేడోయి లేడోయి !


ప్రజలందరి నోట సాయి నామం
పలకాలి! సర్వత్రా సాయి
రూపం రంజిల్లాలి!
ముజ్జగాలు సాయి మహిమతో
ముప్పిరి గొనాలి! సాయిపద
రవళులు మన హృదయ
కుహరంలోని నిశ్శబ్ద నిశీధిలో
ప్రతిధ్వనించాలి. ప్రణవనాద
వీచికల్లా సాయి జ్ఞాన సౌరభాలు
సర్వత్రా వ్యాపించాలి! ఆ
సుజ్ఞాన సౌరభాల
ఆస్వాదనలో మన మనసులు
మత్తెక్కాలి! సాయి
ప్రేమామృతధారలు అంతటా
నిరంతరం వర్షించాలి!



సద్గురు
శ్రీ సాయినాథుని శరద్బాబూజీ

ఆ ప్రేమామృత ధారలలో
తడుస్తూ, ఆ జ్ఞాన సౌరభాల
మత్తులో ఆనందంగా నర్తిస్తూ
'సాయి వంటి దైవంబు లేడోయి!
లేడోయి!!' అని అందరూ ఏక
కంఠంతో గానం చేయాలి!
అదే నా ఆశ, ఆశయం,
ఆకాంక్ష! అదొక మధుర
స్వప్నం. ఆ స్వప్న సాఫల్యం
కోసం శ్రీ సాయినాథుని
అనన్యప్రేమతో ఆర్ద్రతతో
ప్రార్థించటమే మనం
చేయగలిగింది,
చెయ్యవలసింది.

## ఈ సంచికలో





| | | |
|---|---|---|
| 1. | సాయివంటి దైవంబులేడోయి!లేడోయి | |
| 2. | ఉన్నమాట - అనుకున్నమాట - | గురు బంధువులు |
| 3. | మ్రొక్కినంతనే గ్రక్కున వరమిచ్చెడి వేల్పు | డా\|\| సాయినాథుని శరద్బాబూజీ |
| 4. | మా వ్యాపారానికి - అండ - దండ - అంతా గురువుగారే | సి.హెచ్. సుష్మదేవి |
| 5. | అడిగిన వెంటనే ఇచ్చేవారు మన గురువుగారు | యస్. రామకృష్ణ |
| 6. | కలయా! నిజమా! | జి. సంధ్యారాణి |
| 7. | లింకు పెట్టారు - బాగుచేశారు | పద్మావతి |
| 8. | పీకనొక్కారు - పీడపోయింది | సి.కె. స్రవంతి |
| 9. | నాటి బాబానే....... | యమ్. సూరారెడ్డి |
| 10. | వేషబాషలను - చూసి మోసపోవద్దు ఆచేతి మహిమను - మరిచిపోవద్దు | డా\|\| యస్. సాయివరప్రసాద్ రావు |

# ఉన్నమాట - అనుకున్నమాట

మానవుడు నిరంతర అన్వేషి. ఎంత తెలుసుకున్నా ఇంకా తెలుసుకోవాలనే అతని తపన. ఎంత అనుభవించినా ఇంకా అనుభవించాలనే అతని ఆరాటం. ఎంత సాధించినా ఇంకా సాధించాలనే అతని నిరంతర శోధన. ఇది అనాది కాలం నుంచి అనూచానంగా కొనసాగుతున్న ప్రక్రియే అయినా, నేటి హైటెక్ యుగంలో మనిషి యంత్రంలాగా శ్రమిస్తూ, క్షణం తీరిక లేకుండా అనుక్షణం ఏదో కావాలని, దొరికింది సరిపోలేదని పరితపిస్తున్నాడు - పరుగులు తీస్తున్నాడు. ఈ పరితాప పరంపరలో, ఈ ఉరుకుల పరుగుల పయనంలో అలసి-సొలసి, విసిగి-వేసారి ప్రశాంతత కోసం పరికిస్తుంటాడు. అప్పుడతనికి గుర్తుకు వచ్చేవి దైవం, గురువు, ధ్యానం, తపస్సు, సాధన ఆరాధన మొదలైన ఉపకరణాలు.

నేడు ఎందరో అలాంటి ప్రశాంతత కోసం, ఫలసిద్ధికోసం బాబానే దైవంగా భావించి, వారిని గురించితెలుసుకోవాలనే ఆతృతతో అడుగులు వేస్తున్నారు. తమమనోవాంఛ తీరటానికి ఒక మార్గ దర్శకుడు, ఒక గురువు ఆవశ్యకమని గ్రహించి శిరిడీలో సాధనసంపన్నులు, సాయిస్వరూపులు అయిన శ్రీసాయి నాథుని శరద్బాబూజీ చెంతకు చేరుతున్నారు. అలా తనచెంత చేరిన ఎందరో ఆర్తులను గురూజీ మౌనంతో సేదతీరుస్తున్నారు.



గురూజీని దర్శించ వచ్చిన క్రొత్త గురుబంధువులు తాము గతంలో అనేక ఆధ్యాత్మిక కేంద్రాలలో, అనేక మంది ప్రవక్తల సముఖాలలో విన్న ఆధ్యాత్మిక ప్రసంగాల హోరు ఇక్కడ కూడా వినాలని తమ సమస్యలని గురూజీ విని పరిష్కార మార్గాలు సూచించాలని తద్వారా తమ మానసిక సంఘర్షణ నుండి సమస్యల సుడిగుండాల నుండి బయట పడాలని భావిస్తుంటారు. కానీ సాయినాథుని శరత్ బాబూజీ మాత్రం "బాబా లాగానే" అలతి అలతి సంభాషణలతో, ప్రశాంతవదనంతో, అనురాగ మిళిత వీక్షణాలతో, గంభీర మౌనంతో అర్థార్తుల సమస్యలను తన దైన రీతిలో పరిష్కరింపజేస్తుంటారు. "ఇక్కడ మాటలు తక్కువ, చేతలు ఎక్కువ" అన్నట్లు బాబా తనకు అప్పగించిన గురుబంధువులను ఉద్ధరిస్తూ ఉంటారు. గురూజీ ప్రసంగ ప్రవచనాలలో ఓదార్పు మాటల ఊటలలో ఓలలాడాలని ఆశించిన క్రొత్త గురు బంధువులు కూడా అనిరాడంబర నిర్మల దరహాసవదనాన్ని వీక్షించి, మాటల కందని మౌనాన్ని దర్శించి సేద తీరుతూ ఉంటారు.

గురూజీ మౌనం అనంత ఆకాశం వంటిది. గంభీర సాగరం వంటిది. ఆమౌనానికి భాషలేదు. దానిభావానికి హద్దులు లేవు. మన జీవన పయనంలో ఎదురయ్యే ఒడి దుడుకుల రుగ్మతకు వారి మౌనమే పర మౌషధం.

రమణ మహర్షి మౌనాన్ని చవిచూచిన ఎం.హెచ్. సయ్యద్ అనే ఆయన "మానవజాతి అభ్యుదయానికి మహర్షి చేసిన కృషి ఎవ్వరికీ తెలియకుండా మౌనంగా జరిగిపోయింది. అనేక మంది మత ప్రవక్తల ధీర్ఘోపన్యాసాల కంటే మహర్షి మౌనమే మానవ అంతఃకరణను పూర్తిగా ప్రభావితం చేసింది." అన్నారు.

కృష్ణస్వామీ అనే ఆయన చాలా చిన్న వయసులోనే తన పెద్దవాళ్ళతో వెళ్ళి భగవాన్‌ను కలిసి ఇలా వర్ణించాడు. "ఆయన ప్రత్యేకంగా దేనివైపు ఎవరివైపు చూడలేదు. కానీ నా అంతరాత్మలోకి చొచ్చుకుపోయారు. ఇంతలో హఠాత్తుగా నా వైపు చూశారు. ఆ చూపు వర్ణనాతీతమైన తీక్షణత కలిగి నాలో గాఢమైన శాంతినీ, ప్రశాంతినీ, విశ్వమంతటిపట్ల కరుణనీ కలిగించింది." కొన్నేళ్ళ తరువాత భగవాన్ రమణమహర్షి కృష్ణస్వామితో "గురువునుండి సాధకునికి ప్రసరించే అత్యంత బలీయమైన బోధన మౌనమే. మన అంతరంగంలోని ఆధ్యాత్మికత సర్వస్వమిది" అన్నారు.

మౌనంలో ఉన్న శక్తి అలాంటిది. మౌనానికున్న ఆకర్షణ అటువంటిది. మౌనంలో ఉన్న అపారత అటువంటిది. మౌనానికున్న అనుభవం అలాంటిది. అందుచేతనే మన గురూజీ తన మౌనవీక్షణంతో, తన మౌన భాషణంతో, తన మౌన అంతరంగ స్పర్శతో తనను దర్శించ వచ్చిన గురుబంధువులందరికీ ప్రశాంతతను, ఫలసిద్ధిని ప్రసాదిస్తున్నారు. అమూల్యమైన అనురాగాన్ని, అప్యాయతని, అనుభూతిని అందజేస్తున్నారు.

గురూజీ మౌనంలోని అర్థాన్ని, పరమార్థాన్ని గ్రహించిన గురుబంధువులమంతా మన సత్సంగ, సత్కాలక్షేపాలలో ముఖ్యంగా శిరిడీలోని సాయియానాలో వున్న కొద్ది సేపైనా అనవసర విషయాలకు, అనవసర చర్చలకు అవకాశం కల్పించకుండా గురుభావన మననంతో గురుబోధల నెమరు వేతతో మౌన మార్గంలో గురూజీకి మరింత సన్నిహితులం కావటానికి ప్రయత్నిద్దాం.

ఎంతో హంగు, ఆర్భాటాలతో ప్రవేశించిన 2000వ సంవత్సరానికి నిదానంగా వీడ్కోలు పల్కి అర్థవంతమైన ఆనంద ఆశయాలతో అడుగిడుతున్న 2001 సంవత్సరాన్ని గురూజీ ఆశీస్సులతో, గురూజీ అనుభూతులతో, గురూజీ సమక్షంలో వారి మౌన దర్శన - స్పర్శల్తో ఆహ్వానిద్దాం. మరిన్ని అనుభూతుల్ని, అనుభవాల్ని "గురుకృప" ద్వారా పాలుపంచుకుందాం.

గురుబంధువులు.

## మ్రొక్కినంతనే గ్రక్కున వరమిచ్చెడి వేల్పు

\- సాయిపథం నుండి

ఈనాడు శ్రీ సాయిబాబా చిత్రపటంలేని ఇల్లు, సాయి మందిరం లేని పట్టణం మన దేశంలో ముఖ్యంగా మన రాష్ట్రంలో బహు అరుదు. 1918లో అంతే సుమారు 70 సం క్రితమే - మహాసమాధి చెందిన బాబాఖ్యాతి ఇంత త్వరిత గతిన దేశం నలుచెరగులా ప్రాకిందంటే, దానికి కారణం ఏ సంస్థల వ్యక్తుల ప్రచారం కాదు! దానికి కారణం కేవలం శ్రీసాయిమహిమే! పిలిస్తే పలికే గొప్ప నిదర్శనం గల దేముడు ఎవరని అడిగితే ఎక్కువమంది ఠక్కున సాయిబాబానే! అని సమాధానం చెప్తారు. బాబాని భక్తి శ్రద్ధలతో ఆరాధించే ఎంతో మంది భక్తులకు శ్రీ సాయిచరిత్ర, శ్రీ సాయి ప్రబోధాల గురించి దాదాపు తెలియదు! వారిని శ్రీసాయి ముంగిట కట్టిపడేసింది, శ్రీసాయి మహిమే. ఊహించని రీతిలోనో లేకపోతే ఏదో కష్టంలో పడి రాళ్ళలో ఒక రాయిగా బాబాను ప్రార్థించడం చేతనో, నిదర్శనం వచ్చి తరువాత సాయిభక్తులయిన వారే ఎక్కువ మంది.


అయితే, ప్రజా బాహుళ్యంలో దినదినాభివృద్ధి చెందుతున్న ఈ సాయి భక్తి ఉద్యమం, కేవలం వాపే కానీ బలుపు కాదని వేదాంతం వంట పట్టించుకున్న కొందరి ఆస్తికుల అనుమానం! ఈ పరిస్థితి చూస్తే జీవుల ఆధ్యాత్మికోన్నతి, తరింపు శ్రీ సాయి అవతార కార్యాలుగ కనిపించటం లేదనీ, మహిమా! చమత్కార ప్రకటనే, నిదర్శనాల ప్రదర్శనమే బాబా కార్యమా? అనే సందేహం కొద్ది మందికైనా కలగడం సహజం. అద్భుతమైన శ్రీ సాయి చరిత్రను, బాబా బోధనలను సునిశితంగా పరిశీలిస్తే గానీ అటువంటి నివృత్తివాదుల సందేహం నివృత్తి కాదు.

ఆధ్యాత్మిక పరిణామము-పరిణితి దృష్ట్యా మహాత్ములు, శాస్త్రాలు మనవాళ్ళని నాలుగు రకాలుగా విభజించారు. ఆర్తులు, అర్థార్తులు, జిజ్ఞాసువులు, ముముక్షువులు అని. ప్రజా బాహుళ్యంలో ఎక్కువ మంది ఆర్తులే! ఏవేవో కోరికలతో, తాపత్రయాలతో వుండేవారే ఆర్తులు, అర్థార్తులు. ముక్తి, తరింపు, సద్గతి వంటి విషయాలను నోటి మాటలుగా తప్ప - ఎక్కువ మంది జీవితాలలో పెద్ద ప్రాముఖ్యత లేదు. రకరకాల కోరికలతో సమస్యలతో సతమతమవుతున్న వ్యక్తికి నిన్ను నీవు తెలుసుకో, ఈ జగత్తు మిథ్య, సంసారం మాయ వంటి ప్రబోధాలు రుచించవు. సరికదా - అది యీ సంసార సాగరపు గట్టెక్కించలేదని ఉట్టి మెట్టవేదాంతంగా తోస్తుంది. అటువంటి సంసారిక జీవులలో కూడా ఆధ్యాత్మిక జిజ్ఞాసను రేకెత్తించి, సత్యపథం వైపుకు నడిపించగల సమర్థుడే నిజమైన

సమర్థ సద్గురువు. దుష్కర కార్యాన్ని అత్యంత సునాయాసంగా సమర్ధవంతంగా నిర్వహిస్తున్న సద్గురు సామ్రాట్ - శ్రీ సాయిబాబా!

అదెలాగా? అంటే దానికి సమాధానం బాబానే వివరించి వున్నారు. భక్తులను ఐహికంగానూ ఆముష్మికంగానూ లాభం చేకూర్చడానికే మహాత్ములున్నది అనేవారు బాబా. అంతేకాదు! డబ్బు, వ్యాపారము, ఆరోగ్యము, సంతానము, ఉద్యోగము తదితర విషయాల గురించిన సమస్యలతో కోరికలతో బాబాను ఆశ్రయించే భక్తులను నిరసిస్తూ. "శ్రీ సాయివంటి సద్గురువును ఆధ్యాత్మికోన్నతి కోసం ప్రార్థించాలి కానీ, తుచ్ఛమైన ప్రాపంచిక కోరికలతో ఆశ్రయించకూడదు" అని హితవు చెబుతున్న ఒక భక్తునితో బాబా, "అలా చెప్పొద్దు! నా మనుషులు నా దగ్గరకు మొదట అలాంటి కారణాలుగానే వస్తారు. వారి కోరికలు తీరి జీవితంలో సౌఖ్యం చిక్కాక, నన్ను అనుసరించి ఆధ్యాత్మికంగా పురోగమిస్తారు. రకరకాల మిషలమీద నేనే వారిని నా దగ్గరకు రప్పించుకొంటాను. వారెంత దూరాన వున్నాసరే నేనే వారిని కోరి నా దగ్గరకు చేర్చుకొంటాను. ఎవరూ వారంతటవారుగ నా దగ్గరకు రారు!" అని అన్నారు.

వివిధ ప్రాపంచిక కోరికలతో, తమ స్వార్థం కోసమే మొదట బాబాను ఆశ్రయించినా, బాబా మహిమవల్ల ఆ కోరికలు తీరి, కష్టాలు గట్టెక్కడంతో, వారిలో బాబా పట్ల కృతజ్ఞతభావం ఏర్పడుతుంది. అదే క్రమంగా భక్తి విశ్వాసాలుగా పరిణతి చెందుతుంది. తమనుండి ఏమీ ఆశించకుండా, యే అర్హతలు చూడకుండా తమను తాముగా తల్లిలా ప్రేమించి కాపాడే అవ్యాజమైన బాబ ప్రేమ కరుణలను గుర్తించగానే వారిలో క్రమంగా బాబాపట్ల బాబాతత్త్వం పట్ల జిజ్ఞాస రేకెత్తుతుంది. అలా, ఆర్తులు జిజ్ఞాసువులవుతారు.



అలా జనించిన జిజ్ఞాస మనలో బాబా చరిత్రను, బోధనలను, తత్త్వాన్ని గురించి తెలుసుకొని, ఆలోచించేటట్లు చేస్తుంది. బాబా చరిత్రలో ప్రకటమవుతున్న ఆయన అవ్యాజమైన ప్రేమకు కరుణకు సర్వజ్ఞతకు సర్వశక్తిమత్వానికి మన మనసులు ముగ్ధమవుతాయి. మన హృదయాలు బాబా వైపు తీవ్రంగా ఆకర్షతమవడం మొదలవుతుంది. బాబా పట్ల ఆకర్షణ పరిగేకొద్దీ మన మనస్సులను ఎంతో తీవ్రంగా పట్టిపీడిస్తున్న సామాన్య సంసారిక సమస్యలపట్ల కోరికలపట్ల నిర్లిప్తత జనిస్తుంది. ప్రీతికరమైన వ్యక్తుల గురించి, విషయాల గురించి తిరిగి తిరిగి తలపోయడం మనసుకున్న సహజ లక్షణం. అదువల్ల బాబావైపుకు మన హృదయాలు ఆకర్షితమయ్యే కొద్దీ, బాబా మీద ప్రేమ ఎక్కువ కాసాగి, క్రమంగా అది అనన్యచింతనకు దారితీస్తుంది. 'తమ అనుగ్రహదృష్టిని ఎప్పుడూ మన మీదనే నిల్పి, జన్మ జన్మలనుండి కంటికి రెప్పలా కాపాడుతున్న ఆ సర్వజ్ఞునికి ప్రత్యేకంగా మన కోరికలు నివేదించడమేమిటి? మనకేది మంచిదో ఆ ఇహపర శ్రేయోదాయియైన సాయికి తెలియదా?' - అనే వివేకం అంకురించి, ఆనందంతో ఆయన చరణాలకు శరణు పొంది, సర్వం బాబా సంకల్పానికి ఇచ్ఛకు నిర్భయంగా వదిలిపెట్టి, "నిశ్చింతగా" జీవించడం సాధ్యమవుతుంది. అంటే, క్రమంగా అర్తుడు జిజ్ఞాసువుగా, జిజ్ఞాసువు 'ముముక్షువు'గా మారాడన్న మాట!

వివిధ విషయవాసనలతో, కోరికలతో, ప్రాపంచిక వ్యామోహాలతో సతమతమవుతున్నమనలను -- మనస్సుయొక్క సహజధర్మాల కనుగుణంగా -- సంస్కరించి. ఉద్ధరించి, సద్గతిని అందజేయడమే - సాయి అవతార కార్యం యొక్క పరమార్థం. అంతేకానీ, ముముక్షత్వదశలో బోధించవలసిన వివేకవైరాగ్యాలను వేదాంత సత్యాలను,ఇంకా ఆర్తులుగా అర్థార్థులుగా వున్నదశలో మనకు బోధిస్తే - అది శుష్క వేదాంతమవుతుంది. అటువంటి శుష్క వేదాంతానికి శ్రీ సాయిపథంలో చోటులేదు. అందుకే అన్నారు శ్రీ వేమన యోగీంద్రులు "ఇహము విడిచి ఫలము లింపుగా గలవని మహిని పల్కువారి మతము కల్ల! ఇహములోన బరము నొసగుట కానరో!" అని.

బాబా ఎన్నడూ ఇహాన్ని నిరసించలేదు. తన భక్తుల పారమార్థిక జీవితం పట్లనే తన బాధ్యత అంటూ వారి ఐహిక ప్రాపంచిక జీవితాన్ని పట్టించుకోక నిర్లక్ష్యంచెయ్యలేదు. తన భక్తుల ఇహపర జీవితాల భారం తామే వహిస్తూ వివిధ తరగతుల ప్రజలను, వారివారి సంస్కారాలకు పరిణితికి అనుగుణంగా లాలించి, బుజ్జగించి, బోధించి ఉత్తమంగా తీర్చి దిద్దడమే బాబా యొక్క ప్రత్యేకత. బాబా అందుకే అనేవారు. మనం కోరే వివిధ ప్రాపంచిక కోరికలను ఆయన తీరుస్తూనే వుంటారు. ఎప్పటివరకు? మనలో పరిణితి కలిగి, ఆయన ఇవ్వదలచుకొన్న సద్గతి మనం కోరేంతవరకు! కానీ, మానవుని కోరికలకు అంతమెక్కడ? అవన్నీ తీరి, బాబా ఇవ్వదలచిన ఆసద్గతిని మనం కోరేదెప్పుడు? ఇది జరిగేదా? అనే సందేహం సాయి భక్తి రసం యొక్క రుచి తెలియని కొందరు బుద్ధిమంతులకు కలుగవచ్చు. మన కోరికలు తీర్చడమే బాబా పరమావధి కాదు గనుక, ఆయన బయట నుండి మన కోరికలు తీరుస్తున్నా వాటిని ఒక క్రమంలో, చక్కటి సంఘటనల పరిస్థితుల కూర్పుతో అందించి, మన అంతరంగం వాటి వల్ల సరైన పంథాలో ప్రభావితమయ్యేట్లు కూడా చూస్తారు. తమ తమ అనుభవాలను జాగ్రత్తగా విశ్లేషించి, సమీక్షించుకొంటే, సాయి భక్తులందరికీ యీ సత్యం బోధపడగలదు. ఇహపర శ్రేయోదాయకమైన శ్రీ సాయి భక్తియోగం యొక్క ప్రాశస్త్యం కూడా అవగతం కాగలదు.

## మా వ్యాపారానికి - అండ - దండ - అంతా గురువుగారే

నా పేరు సుష్మ మాది విజయవాడ. మా నాన్నగారు తాళ్ళ వ్యాపారం చేస్తున్నారు. chennaiలో తాళ్ళను finishing చేయించి Vijayawada లో whole sale గా వేస్తారు. మొదట్లో వ్యాపారాన్ని విజయవాడలో Sri Ganesh Trading co., అనే firm name తో నడిపేవారు. కాని కొన్ని sales tax problems వలన విజయవాడలో firm ఆపివేసి Chennaiలో (firm continue) అదే వ్యాపారాన్ని చేసే firm name తో continue చేద్దామనుకున్నారు. అక్కడ firm open చెయ్యాలి అంటే క్రొత్త R.C. number తీసుకోవాలి. క్రొత్త firm పేరు sri sai sarath baba అని పెట్టుకున్నాము. కానీ ఆ firm కి propriter మా అమ్మ అవటం మూలాన chennai లో R.C. యివ్వనన్నారు. మరియు డిపాజిట్ చేయమన్నారు. firm కి ఆడవాళ్ళను Propriter గా వుంచి Tax కట్టకుండా ఆంధ్రా వాళ్ళు మోసం చేస్తున్నారని వారి ఆరోపణ. అందుకని R.C. Number యివ్వనన్నారు. రెండు సార్లు తిరిగి విసిగి ఆ తరువాత అమ్మ గురువుగారికి మా Problem అంతా letter రాసి సత్సంగంలో గురువుగారికి నమస్కరించి మూడవసారి Chennai వెళ్ళింది. విచిత్రంగా అక్కడి Staffలో అంతా ఆడవాళ్ళు replacements చేశారు. మగవారి placements అన్నీ ఆడవారికి యిచ్చారు. మా అమ్మ వెళ్ళేసరికి అంతా అక్కడ ఆడవాళ్ళే ఏమీ Deposit చేయకుండానే మాకు గురువుగారి దయవల్ల R.C. Number allot చేశారు. ఇప్పుడు డాడీకి బాబా గురువుగారి ఆశీస్సులే అండగా నిలిచి వ్యాపారం చక్కగా సాగటానికి ఎంతో తోడ్పడుతున్నాయి. ఎంత అంటే గురూజీ ఆశీస్సులు లేకుడా వ్యాపారంలో చిన్న Decision కూడా తీసుకోలేనంత.

ఈ అనుభవం వలన ఏమి తెలుస్తుందంటే గురువుగారికి Letter రాసి సత్సంగంలో దండం పెట్టుకుంటేనే చాలు మన problems అన్ని తీరుతాయి. persanala గా గురువుగారికి చెప్పితేనే తీరుతాయి అనే భావం అవసరం లేదు. ఈ విషయాన్ని ఆలోచిస్తుంటే నాకు మా అమ్మకు ప్రసాదించిన మరో అనుభవం చెప్పాలనిపిస్తుంది. మా అమ్మకు 91 నుంచి బాగా ఆయాసం. Dust allergy. నేను 98 Dasaraకి గురువుగారి దగ్గరికి వచ్చేటప్పుడు letterలో మా అమ్మకు ఆయాసం తగ్గిపోవాలని రాశాను. అంతే అప్పటినుండి ఏమైనా పడని వస్తువులను తినినా సరే dust తగిలినా సరే ఆయాసం రావటం లేదు. ఇప్పుడు అసలు ఆయాసం లేదు. అమ్మ ఆరోగ్యంగా వుంది. ఇటువంటి మంచి అనుభవములు ప్రసాదించిన గురువుగారికి నా మనఃపూర్వకమైన పాదనమస్కారములు.


14-10-2000 విజయవాడ

Ch.L.సుష్మ దేవి.

## అడిగిన వెంటనే ఇచ్చేవారు మన గురువుగారు

నా పేరు S. Rama Krishna మాది Burripalem నాకు జరిగిన కొన్ని అనుభవాలు గురుకృప ద్వారా మీతో పంచుకోదలిచాను. నేను B.E Mysore లో చదివేటప్పుడు జరిగిన కొన్ని అనుభవాలు.

1. నేను IV Semister లో చదువుచున్నప్పుడు జరిగిన అనుభవము. నాకు చిన్నప్పటి నుండి mathematics అంటే Interest. ఎప్పుడు 100 రావాలి అని అనుకొనేవాడిని. కాని Over confidence వలన కొన్నిసార్లు వచ్చేవి కావు. Engineering లో కూడా కోరిక ఉండేది. మాకు Mathematics-IV ఉండేది. దానిలోనైనా 100- రావాలి అని అనుకొన్నాను. Usualగా Mathematics Exam ముందు రోజు మాత్రమే నాకు చదవటం అలవాటు. Exam ముందు రోజు morning 9'o clock కి చదవటం ప్రారంభించాను. రాత్రి 1'o colck వరకు చదివాను. అన్ని chapters చదివాను కాని 1 Special functions అనే Chapter చదవలేక పోయాను. దానిలో అన్ని Theorems ఉంటాయి. ఆ chapter నుండి 2 questions వస్తాయి. 1 compulsory గా వ్రాయాలి. నాకు చాల బాధ కలిగింది. 100% miss అవుతానేమో అని 1'o clockకి నిద్ర పోదామని పడుకున్నాను. నిద్ర రాలేదు. 1.30 ° లేచి table దగ్గరికి వెళ్ళి బాబాకి, గురువుగారికి నమస్కరించి కూర్చుని special functions chapter తీసినాను. first 3 theroems paper మీద వ్రాసినాను. తరువాత ఎందుకో బాగా నిద్ర వచ్చింది. నిద్రపోయి morning 5'o colckకి లేచినాను. special functions chapter సంగతి మరిచిపోయాను. exam paper చూచిన వెంటనే part-D లో రెండు questions, మొదటి దానిలో a,b,c ఏవో కాదు నేను చదివిన 3 theroems వచ్చాయి. ఏమి ఆలోచించకుండా వ్రాసినాను. ఈ విధంగా తెలియని topic లో 100% ఇప్పించిన గురువుగారికి thanks.



2. VI semister system software subject:-

system software అనే subject అందరు చాలా కష్టం అని చెప్పేవారు. ఆ text book గురువుగారి చేతుల మీదుగా తీసుకున్నాను. exams time లో ఒక్కసారి book చదివాను. నా Examination time table ప్రకారం 2 days లో 2 exams వ్రాయవలసి వచ్చింది. ఆ రోజు 2-5 p.m. exam వ్రాసినాను. Next day 2-5 p.m system software exam. Evening 6 p.m కి room కి వచ్చినాను. 7 p.m దాకా rest తీసుకొని exam prepare అవుదామని అనుకొన్నాను. ఇంతలో Vishakapatham నుండి మా senior friend వచ్చినారు. ఆయనతో night 11 p.m దాకా ఏవో మాట్లాడుతూ time గడచిపోయింది. study చేసే mood లేకపోవడం వల్ల నిద్రపోయాను. morning ఎందుకో 7'O' clock దాకా నిద్రపోయినాను. fresh గా స్నానము చేసి చరిత్ర చదివి tifin చేసి చదువుదామని 9 'O' clock కి కూర్చున్నాను. ఎందుకో మళ్ళీ ఆ Vizag ఆయన వచ్చినారు. 12 గంటల వరకు మాటలు చెప్పి వెళ్ళిపోయినారు. అప్పుడు tension start అయినది. ఏమి చదవలేదు ఏమి వ్రాస్తాము అని అనుకొన్నాను. 1 p.m కి భోజనము చేసి వచ్చి గురువుగారికి నమస్కరించి మీరే exam వ్రాయించాలి అని కోరుకున్నాను. exam 2 p.m. కి exam bell కొట్టినప్పుడు కూడా ఏమి వ్రాస్తాము exam అని అనుకొన్నాను. గురువుగారికి మళ్ళీ నమస్కరించుకున్నాను. exam questions paper చూచిన వెంటనే answers ఒక దాని తరువాత ఒకటి answers వ్రాసినాను. అప్పటివరకు నేను వ్రాసిన exams లో mathematics subject కి మినహా ఏ computer sciences subject కు నేను additiona sheet తీసుకోలేదు. 3 additiona sheets తీసుకున్నాను. మళ్ళీ 100 marks కి వ్రాసిన మొదటి computer science subject గా అయినది. చాలా happy గా feel అయినాను. Results వచ్చినవి, అందరి కంటే ఎక్కువగా 64 marks వచ్చినవి. గురువుగారు తాకి ఇచ్చిన book వల్లనే నాకు ఆ score రాగలిగింది. exam కూడా గురువుగారే నా చేత వ్రాయించారా అని అనిపించింది. ఇలా ఎన్నో అనుభవాలను చదువులో పొందాను. కాని నేను Mysore లో join అయినప్పటి నుండి disciplane గా వుండేటట్లుగా చూడండి అని కోరుకున్నాను. నేను Mysore లో చదివినన్ని రోజులు ఒక్కసారి

కూడా cigarate గాని alcohol గాని ఎటువంటి drugs గాని తీసుకోలేదు. నా character ని కాపాడమని ఎప్పుడు కోరుకొనేవాడిని. ఎన్నోసార్లు friends pressure చేసినా, ఎప్పుడు alcohol త్రాగలేదు only pepsi మాత్రమే త్రాగేవాడిని. నా room mates కూడా మంచి వాళ్ళు రావాలని ఎప్పుడు కోరుకునేవాడిని. గురువుగారు ఎప్పుడు నా room-mate గా 1st year student నే వుండనిచ్చేవారు. ఎందుకంటే 1st year students కొంచెము calm గా ఉంటారు.

Final year మాత్రము మా class-mate యే room-mate గా అయినాడు. అతని తో ముందుగానే చెప్పినాను త్రాగి room కి రావద్దని. అతను ఎప్పుడు త్రాగి room కి రాలేదు. Ahdhra boys studying in Mysore అంటే Room లో మందు Bottle ఉండాలి నీ room లో ఏమిటి గడ్డం స్వామీజీ photo ఉన్నది అని అందరు అనేవారు. (గురువుగారు photo లో గడ్డంతో ఉన్నారు). Mysore లో ఉండేటప్పుడు cinema, T.V ఎక్కువగా చూచేవాడిని. Bangalore లో నేను 1 year లో నాకు cinema చూడాలని ఎప్పుడు అనిపించలేదు.

ఈ విధంగా నన్ను గురువుగారు disciplane గా ఉంచినారు. నా character ని మంచిగా చేసి, మంచి నడవడితో నన్ను తీర్చి దిద్దిన గురువుగారికి ధన్యవాదములు.

*మరి కొన్ని అనుభవాలు:-*

Tamil's విషయములు :- నేను ఒకసారి Mysore-Tirupathi train లో reservation చేయించుకున్నాను. waiting list వచ్చింది. గురువుగారే చూసుకొంటారు అనుకొని ఎక్కినాను. Bangalore వరకు train ఖాళీ గానే వున్నది. T.T.E. ఏమి అనలేదు. Bangalore లో ప్రయాణికులు ఎక్కినారు. నేను కూర్చున్న దగ్గరికి Tamilians ఎక్కినారు. నా laguage అంతా అక్కడే ఉన్నది. Tamilians అంటే నాకు ఎందుకో చాలా selfish fellows అనే ఆలోచన వుండేది. వాళ్ళనిచూచి మనస్సులో తిట్టుకొన్నాను. T.T.E ని మళ్ళీ కలిసినాను. Bangarapet(k.g.f) వరకు చూడండి bearth దొరకకపోతే general లో ఎక్కండి అని చెప్పినారు. Bangarpet తరువాత T.T.E వచ్చి కుప్పంలో దిగి general compartment లోకి వెళ్ళు అని చెప్పినారు. ఏమి అప్పా గురువుగారు ఇలా చేసినారు అని అనుకొన్నాను. వెంటనే ఆ Tamil అతను ఆ పై bearth తీసుకోండి అని చెప్పినారు. Thanks చెప్పి హాయిగా నిద్రపోయినాను. ఈ విధంగా Tamil వాళ్ళలో కూడా మంచి వాళ్ళు వుంటారు అని గురువుగారు నాకు అనుభవము అయేటట్లు చేసినారు.

గురువుగారి నుండి reply letter ద్వారా:-


నేను Mysore లో Premierstudioes లో ఉండేవాడిని. అక్కడ ఎక్కువమంది students వుండేవాళ్ళము మా room ప్రక్కన Dinesh గారని ఒక Bussiness man ఉండేవారు. ఆయన ఎవరితోను మాట్లాడేవాడు కాదు. పైగా నాతో ఎప్పుడు వాదనకు దిగేవారు. T.V.channel change చేసే విషయములో నేను ఒక channel tune చేసినచో ఆయన వేరే channel tune చేసేవారు. ఒకసారి ఆయన room లో tube light మాడిపోయింది. నన్ను వచ్చి వేరే tube మార్చమని అడిగినారు. అప్పుడు మా room లో బాబా గురువుగారి photo చూచి మీరు బాబా devotee యా? అని అడిగినారు. అవును అని చెప్పినాను. ఆయన కూడా బాబా devotee అని రోజు sai baba temple కు వెళతాను అని చెప్పినారు. నాకు చాలా సంతోషం వేసింది. రోజు 1/2 hour నుంచి 1 hour దాకా మాట్లాడుకొనేవాళ్ళము. గురువుగారికి letter వ్రాసుకొన్నచో సమస్యలు తీరుతాయి అని చెప్పినాను. రిప్లయి వస్తే మీ గురువుగారిని నమ్ముతాను అని letter వ్రాసి ఇచ్చినారు. ఆయన ఒక్కసారి కూడా గురువుగారిని దర్శనం చేసుకొనలేదు కదా అని ఆయన photo ఒక్కటి Reply letter మీద address వ్రాసి shirdi కి post చేసినాను.

కొన్నిరోజుల తరువాత shirdi నుండి letter వచ్చింది. నారాయణ రావుగారు letter వ్రాసినారు. "Guruji blessings and udi is sent" అని, ఆ cover లో letter ఊది, sweets మూడు వచ్చినవి. sweets ఎక్కడో miss అయినది. ఆ తరువాత తెలిసింది. ఏమిటంటే 2-3 years నుండి గురువుగారి నుండి ఎవరికి letter వ్రాయలేదని. ఇది 1997 లో జరిగింది. అలా ఆయన ఈ లీల ద్వారా తరచు గురూజీ దర్శనం కొరకు శిరిడీ వస్తున్నారు.

camp, శిరిడీ 25-10-2000 — S. రామకృష్ణ

## కలయా- నిజమా

గురువుగారు శ్రీ సాయినాథుని శరద్బాబూజీ సన్నిధిలో ఎన్నిరోజులు గడిపినా తనివితీరదు. కొన్ని నిముషాలు గురువుగారి దర్శనం చేసుకొన్న తృప్తి చాలా అపురూపమైనది. నా జీవితంలో రోజూ గురువుగారి దర్శనం చేసుకోవాలి అన్న కోరిక, ఆరాటం నన్ను ఇక్కడ ఇల్లు తీసుకొని వుండి, రోజూ సాయిబాబా దర్శనం, గురుసన్నిధి పొందేలా చేసాయి. ఇది నా సంకల్పము కాదు. నాది కోరిక, అభిలాష, ఆకాంక్ష మాత్రమే. సంకల్పము, నిర్ణయము ఆ బాబాదియే. ఆదియ గురువుగారి ద్వారా నాకు లభించింది. మొదటిసారి గురువుగారిని చూచి వారి పాదస్పర్శ చేసుకొన్నప్పటి నుంచి నా జీవితం చిత్రంగా మలుపు తిరిగింది. మళ్ళీ మళ్ళీ గురుదర్శనం చేసుకోవాలన్న విచిత్రమైన కోరిక చాలా తీవ్రంగా కలిగింది.



30వ తారీకు డిసెంబరు 1999 నుంచి ఫిబ్రవరి 5 తా|| వరకు మూడు సార్లు షిరిడీ వచ్చాను. 15 తా|| జనవరిన భోధన్ లో గురువుగారి దర్శనం చేసుకొన్నాను. 6 తా|| ఫిబ్రవరి హైద్రాబాదు తిరిగి వెళ్ళాను. కానీ ఎప్పటిలా వుండలేక పోయాను, చాలా చికాకుగా, ఏదో పోగొట్టు కొన్నట్లుగా బాధగా, మనోనిశ్చలత్వం కోల్పోయినట్లుగా అయింది నాకు. మళ్ళీ షిరిడీ వెళ్ళాలి అన్న ఆరాటం మొదలయిందినాలో. ఎట్లాగో కొద్ది రోజులు అలాగే గడిపాను. రానురాను నాకు నాగమ్యం షిరిడీయేనని, గురుసన్నిధియేనని యూఢీగా అనిపించింది. ఇక వుండలేనని, అప్పటికప్పుడు టికెట్ తెప్పించుకొని 1 మార్చికి ఇక్కడికి వచ్చేశాను. నేను వచ్చేసరికి నాకోసమే గురువుగారు ఇల్లు చూపించారా అన్నట్లు, గురుబంధువు సాయికిషోరు గారు వారి ఇంటి దగ్గరే, నేను వచ్చినరోజునే ఇల్లు ఇప్పించారు. వెంటనే ఆ ఇంటిలో చేరాను.

అప్పటి నుంచి రోజూ రెండుపూటలా సాయిబాబా దర్శనం, గురుస్థానం ప్రదక్షిణాలు, పారాయణ కక్ష్యలో సచ్చరిత్ర నిత్యపారాయణ, సాయంత్రం 7 గం. నుంచి సత్సంగం, రాత్రి 10 గం. తరువాత గురువుగారి దర్శనం, ఆరతి అయ్యాక ఇంటికి రావడం, నాదిన చర్యగా మారింది. ఎన్నోసార్లు అనుకొంటాను, ఇలా బాబాకి, గురువుగారికి సన్నిహితంగా ఈ షిరిడీలో వుండగలగడానికి నేను క్రితం జన్మలో ఎంత పుణ్యం చేసుకొని వుంటానో అని.

కలయా? నిజమా? అన్నట్లు ఈ జీవితం బాబా వరం గురువుగారి దయ, చాలా ప్రశాంతంగా హాయిగా, ఏ చీకు చింతా లేకుండా జీవితం గడచిపోతోంది, బాబా దయ, గురుకృపలతో ఈ జీవితం ఇలాగే ఇక్కడే గడచిపోవాలని కోరుకుంటున్నాను. గురువుగారి ఆశీర్వాద బలంతో నా కోరిక తప్పక తీరుతుందని నమ్ముతున్నాను.


గురువుగారిని నాకోసం కోరుకొనేందుకు ఏమీలేదు. నేను కోరకుండానే అన్నీ వారు తీరుస్తున్నారు. అందుకని సర్వేజనా సుఖినోభవంతు అని కోరుకుంటున్నాను.

జి. సంధ్యారాణి

## లింకు పెట్టారు - బాగు చేశారు

మా కుటుంబంలో జరిగిన గురువుగారి లీలలను గురుకృపతో పంచుకోవలనే ఉద్దేశ్యంతో మీకు ఈ letter వ్రాస్తున్నాను.

నాకు 1994 వ సం|| జనవరి నుంచి హెల్త్ బాగాలేకుండా ఉంది. దగ్గు, ఎక్కువ ఆయాసం దగ్గితే రక్తం పడటం. ఇదీ నా పరిస్థితి. వేరే అల్లోపతి డాక్టరు దగ్గర తిరుపతిలో 4 సం||లు Treatment తీసుకొన్నాను. నా పరిస్థితి కొంచెం కూడా మెరుగుకాలేదు. నా ఆరోగ్యం చాలా క్షీణించిపోయింది. అసలు లేవటానికి కూడా శక్తిలేదు. నీరసం, నోటి మాట రావటం కూడా కష్టం అయిపోయింది. అలాంటి పరిస్థితిలో గురువుగారి గురించి ఏమితెలియక పోయినా, గురువుగారి గురించి వినటం, గురువుగారికి లెటర్ వ్రాసుకోవటం జరిగింది. with in one week లో తెలిసిన ఒకతను ఇలా టంగుటూరులో దానికి Doctor medicine ఇస్తారు. ఆయన మందులు బాగా పనిచేస్తాయి అని చెప్పారు. ఆ medicine తో బాగవుతుందేమో అని టంగుటూరుకు వెళ్ళాము. నేను వెళ్ళిన Doctor clinic లో బాబా, గురువుగారి photos ఉన్నాయి. గురువుగారి photo ఇంతకు మునుపు చూడనందువల్ల అక్కడున్న గురువుగారి photo ను గుర్తించలేకపోయాను. నాకు బాబా గురించి ఏమి తెలియక పోయినా కానీ ఆయనంటే ఎందుకో తెలియని ఇష్టం, బాధను, సంతోషాన్ని ఆయనతో పంచుకోవటం అలవాటయి పోయింది. తర్వాత కొద్ది రోజులయిన తర్వాత నాకు ఆరోగ్యం మెరుగవటం, సత్సంగానికి వెళ్ళటం జరిగింది. అప్పుడు నేను లెటర్ వ్రాసుకొన్నందుకు, నా ఆరోగ్యం గురువుగారి అనుగ్రహంతో ఎలా ఒక గురుబంధువు doctorకి link పెట్టి బాగుచేశారన్నది గుర్తించగలిగాను. నాకు గురువుగారి గురించి ఏమి తెలియని పరిస్థితుల్లో నాకు దిక్కులేని పరిస్థితుల్లో letter ద్వారా గురువుగారి శరణుకోరితే ఆయన నా గతం నుండి ఎలా బయట పడేసారు అన్నదే నా మొదటి అనుభవం.



నరశింగాపురం (తిరుపతి) 5-7-2000 పద్మావతి

## పీకనొక్కారు - పీడపోయింది

నా పేరు స్రవంతి. మాది విజయవాడ నేను 3 సంవత్సరాలనుచి గొంతు నొప్పితో బాధపడుతూ ఉన్నాను. గొంతు నొప్పి బాగా ఉండటంతో అన్నం తినలేక పోయేదాన్ని. మెడిసిన్స్ కూడా మింగలేకపోయేదాన్ని. 3.8.2000 న గురువుగారు తెల్లవారు జామున నేను మా ఫ్రెండ్ సుష్మ వాళ్ళ ఇంట్లో పడుకున్నప్పుడు కలలోకి వచ్చారు. గురువుగారికి, నాకు జరిగిన సంభాషణలో గురువుగారు నా గొంతు నొక్కారు. మూడేళ్ళుగా నేను బాధపడుతున్న ఆ గొంతునొప్పిని గురువుగారు ఈ విధంగా ఏ మందులు వాడకుండా పోగొట్టారు. ఏ విధంగా బాబా భీమాజీ పాటిల్ క్షయ రోగాన్ని కలలో పోగొట్టారో, ఆ విధంగా గురువుగారు కలలో నా నొప్పిని పోగొట్టారు.

విజయవాడ 25-8-2000 C.K. స్రవంతి.

## నాటి బాబానే ....

నాకు గురువులు సాయి నాథుని శరత్ బాబూజీ గారు ప్రసాదించిన అనుభవమును సాటి గురుబంధువులతో పంచుకోవాలనే సంకల్పముతో ఈ క్రింది వివరములను వ్రాస్తున్నాను. దీనికి మన గురుకృప పత్రికలో చోటు కల్పించగలరని నా ఆశ.

శ్రీ సాయి బాబా సచ్చరిత్ర నలుబదియవ అధ్యాయములో హేమాడ్ పంతుకు బాబా ముందుగా కలలో కనిపించి తెలిపిన విధముగా హోలీ పండుగ నాడు ఏ విధముగా వారు ఇంటికి భోజనమునకు వచ్చినది గురుబంధువు లందరికి తెలిసిన విషయమే. అదే విధమైన అనుభవము పూజ్య గురుదేవులు శ్రీ సాయినాథుని శరత్ బాబూజీ గారు నాకు ప్రసాదించినది వివరిస్తాను.

మేము తిరుపతి నుండి 22-7-1996 గురుపౌర్ణమికి షిరిడీ వెళ్ళి గురుదేవులను దర్శించడం జరిగినది. అదే రోజు పూజ్య గురుదేవుల అద్భుత హస్తాలతో మా మనవడు సాయి చరణ్‌కి అక్షరాభ్యాసము చేయించారు. ఆ సందర్భముగా ఎవరో ఫోటో తీసారు. ఆ ఫోటో విషయం మరచిపోయి మేము తిరుపతి తిరిగి వెళ్ళాము.

తరువాత కొంతకాలమునకు (తారీకు గుర్తులేదు వారము బుధవారము) రాత్రి నాకు కలవచ్చింది. కలలో గురుదేవులనుండి ఫోను వచ్చిందని, నేను ఫోనులో మాట్లాడుచూ మీ దగ్గరనుండి ఫోనువచ్చినందుకు చాలా ఆశ్చర్యపడుచున్నాననగా నేను చెప్పబోయే విషయము వింటే ఇంకా ఆశ్చర్యపోతావు అని అంటూ రేపు మీ ఇంటికి వస్తున్నాను అని అన్నారు. ఇంతలో మెలుకువ వచ్చింది. వెంటనే ఆ విషయం నా భార్యతో చెప్పి పడుకున్నాను. గురువుగారు ఎవరింటికి రారు అని అంటారు, కనుక ఈ కల ఎలా సాధ్యమా అని అనుకొన్నాను.

తెల్లవారి గురువారము తిరుపతి సత్సంగమునకు వెళ్ళాము. శ్రీ గుప్త గారు (డిప్యూటి ఇ.ఇ. ఏ.పి.యస్.ఆర్టిసి) ఫోటో ఆల్బమ్ చూస్తూ గురుదేవులు మా మనమడి అక్షరాభ్యాసము చేయించిన ఫోటోలో నన్ను గుర్తించి ఆఫోటో నాకు అందచేయాలని సంకల్పంతో దాని నెగిటివ్ని నేను ప్రస్తుతం ఎక్కడ ఉన్నది తెలియక మా స్వంత ఊరి తెనాలికి దగ్గర కనుక తెనాలి కృష్ణ మాస్టారుకి పంపించడం జరిగింది. ఆ తరువాత నేను ఎక్కడ ఉన్నది విచారించి తిరుపతి సత్సంగ నిర్వాహకులు శ్రీ పూర్ణచంద్రరావుగారికి చేర్చారు. పూర్ణచంద్ర రావుగారు గురువారం సత్సంగములో నాకు ఇచ్చారు. అది గురుదేవులు మా మనవడి అక్షరాభ్యాసం చేసిన సందర్భంలో తీసిన ఫోటో.

ఎంత ఆశ్చర్యం గురుదేవులు ముందుగా కలలో సూచించి ఫోటో రూపంలో ఏ విధంగా ఆకల నిజం అగునట్లు చేశారు! హేమాడ్ పంతుకు సాయిబాబా ముందుగా కలలో సూచించిన విధము, ఫోటో రూపమున వాళ్ళ ఇంటికి వచ్చిన విధము ప్రస్తుత సంఘటనతో పోల్చిచూస్తే గురుదేవులు ఎవరో కాదు ప్రస్తుత శ్రీ సాయిబాబారూపమే అని స్పష్టమవుచున్నది.

ప్రస్తుతం నిజామాబాదు 18-11-1999 M. సూరారెడ్డి.

ఆ చేయి ఎంత హాయి భాగం 13

## వేషభాషలను చూసి - మోసపోవద్దు ఆచేతి మహిమను - మరచిపోవద్దు

ఈమధ్యకాలంలో జూన్ నెలలో బాబా మందిరానికి ఓ అగంతుకులొచ్చారు. మందిర నిర్వాహకులు వారిని సాధరంగా ఆహ్వానించారు. ఆ మందిరానికి గురుదేవులైన "బాపూజి"గారు ప్రారంభోత్సవానికి వచ్చి వారికి నచ్చిన రీతిలో బాబాకు సేవచేసి హారతిచ్చారు. ఈ సన్నివేశాన్ని చూడాలని రాష్ట్ర నలుమూలలనుండి జనం తండోప తండాలుగా వచ్చారు. ఆ సాయంత్రం ఆ ప్రాంతీయులంతా ఇలా అనుకున్నారు. బాబా విగ్రహాన్ని ప్రతిష్టించటానికి పదినెలల ముందునుండి గమనించారు. అంతకు ముందు లేని క్రొత్త వెలుగేదో "బాబా"లో ప్రవేశించిందని గురుదేవుల సేవకారణంగానే, గురుదేవులు హారతిచ్చినందువల్లనే ఇలా జరిగిందని కార్యకర్తలైన ఓ వందమంది

దాకా ఏక భావాన్ని ప్రకటించారు. ఈ వెనుక జరిగిన కథంతా కొత్తగా వచ్చిన అగంతకులకు తెలియదు. ఆ వచ్చిన వారు గొప్ప దేవీ ఉపాసకులుకదా! మరి వారు తమ తీవ్ర దృష్టితో మందిరాన్ని పరికించి మరీ మరీ చూచారు. బాబావైపుకు తిరిగారు కొద్దిసేపు కళ్ళుమూసుకున్నారు. ఆ తరువాత వారిలా వాగ్రూపంలో బాబా వదనంలో మధ్యాహ్నం 12 నుంచి 4 గంటల కాలంలో కళ తగ్గిపోతున్నదని, ఈ విషయాన్ని మీరంతా గమనించాలని వారితో అనేసరికి మందిరస్వాములు గుండెలో ఏదో భయం పడిపోయింది ఎందుకంటే చెప్పింది దేవీ ఉపాసకులుకదా! "బాబా ఉపాసనకంటే దేవీ ఉపాసన" గొప్పదని వారి వారి తలంపు.

వారు అలా సెలవిస్తూ సత్సంగ మందిరంలోనికి అడుగుపెట్టారు. అక్కడ గురువుగారి ఫోటో ఎంతో ఆకర్షనీయంగా వుంది. బ్రహ్మ తేజం వుట్టిపడుతుంది.

ఉపాసకులు : ఎవరు వీరు.

మందిరం వారు : సాయినాథుని శరద్బాబూజీగారు మా గురువుగారు.

ఉపాసకులు: పేరువిన్న తరువాత ధ్యానంలోకి వెళ్ళిపోయారు. అయినా మందిర నిర్వాహకులు వీరు గొప్ప మహాత్ములు. ఈ మందిరంలోని బాబా విగ్రహానికి వారి చేతి మీదుగానే హారతి ప్రారంభోత్సవం జరిగిందని చెప్పారు. మళ్ళీ వారు కళ్ళుమూసుకుని ధ్యానం చేసి వీరి రెండవకుమారుడు ఏంచేస్తున్నారని ప్రశ్నించారు. దివ్యదృష్టితో లేని రెండవకుమారుని దర్శించినప్పటికి గాని! మందిర నిర్వాహకులకు వారెంతటి దేవీ ఉపాసకులో తెలిసింది. వారికి అప్పటికి గాని ఆయన దివ్యదృష్టి అర్థంకాలేదు. నిజంగా గురువుగారికి రెండవకుమారుడేగనుక ఉండి వున్నట్లయితే ఆ వుపాసకుల వారి నోటినుండి వచ్చే ప్రతి మాటకు చర్యకు ఎంతటి ప్రభావ ఫలితాలకు మందిరం వారు లోనైపోయేవారో తెలుసుకోవాలి మనం. ఇటువంటివి సమాజంలో సర్వసాధారణంగా కనిపిస్తుంటాయి. మహాత్ముల చరిత్రలను అధ్యయనం చేస్తుంటాం వారిని అనుకరిస్తూ, వారిలా మాట్లాడుతూ వారికంటే మహిమలు గల వారమని వారు ప్రచారం చేయించుకుంటారు. ఉదహరించాలంటే భగవాన్ రమణమహర్షి సన్నిధిలో జరిగిన సంఘటనలను గమనిద్దాం.


"విభూతి ఇచ్చి రోగాలు పోగొడతానని ఒక యువకుడు వచ్చి ఆశ్రమందాటి ప్రథమక్షణం వెళ్ళే రోడ్డున ఒక మైలు దూరంలో మకాం వేశాడు. జనానికి వేలం వెర్రిగాదూ! ఆ విభూతి స్వామిని చూడాలని నేల ఈనినట్లు వ్యాధిగ్రస్తులు, దెయ్యాలుపట్టినవారు, భూతాలు పట్టినవారు, అక్కడికి పోతూ వస్తూ రమణాశ్రమానికి వచ్చేవారు. ఇక్కడేమన్నా విభూతులా? రక్షరేకులా? భగవానుని దర్శనం చేసుకుని హాలుచుట్టూ తిరిగి వెళ్ళిపోయేవారు. ఆసమయంలో భగవానులకెవరైనా కాళ్ళకు తైలమర్దనం చేస్తుంటే భగవాన్ అనేవారు ఇదీ ఒకందుకు మంచిదేలే ఈ స్వామి తన కాళ్ళనొప్పులను బాగుచేసుకోలేనివాడు మనలకేం చేస్తాడని వెళ్ళిపోతారని అనేవారు. (రమణాశ్రమలేఖలనుండి సూరినాగమ్మగారిలేఖ)

పైదాన్నె మనసునందు వుంచుకొని ఆలోచనచేస్తే ప్రజలంతా తంతులకు, తతంగాలకు, తంత్రాలకు మోజుపడుతున్నారని వాస్తవమైన సద్గురువుని గుర్తించలేకపోతున్నారనే విషయం భగవానులలోను, గురువుగారిలోను స్పష్టమవుతున్నది. ప్రజలందరు కల్లుమీదున్న మోజును పాలమీదచూపించరని సద్గురువు పాలనందించాలని ఎంతగా ప్రయత్నించినప్పటికి కల్లుమహారాజుకు జై అంటారని గంగఫీర్ మహారాజు బాబాను చూచి చెప్పిన మాటలను స్మరణకు తెచ్చుకోవాలి. ఈ మధ్య కాలంలో ఇలాంటి వారు సమాజంలో ఎక్కువైనారు. బాబాలాగా వేషం వేయటం, గురువుగారిలా అనుకరణ చేయటం, విభూతులనివ్వటం వంటివి. అసలైన గురువుకంటె కొసరుగురువులకే ప్రజాదరణ ఉంది. ఇది ఎంతటి స్థాయికి ఎదిగిందంటే చదువుకున్న విజ్ఞానవంతులు సైతం "ఆచేతి మీదుగా విభూతి ఇస్తే భాగ్యం అనుకొనే అమాయకులున్నంత వరకు ఇలాంటి కొసమెరువు గురువులకు బ్రహ్మరథం తప్పదు - ఇలా అభిప్రాయం పడటానికి కారణమేమిటి? ఈ విషయంలో నీల

కంఠ దీక్షితులు 1613లో చెప్పారు. "సదాజపపటో జస్తేమధ్యే మధ్యే అక్షి మీలనమ్ సర్వం బ్రహ్మేతి వాదశ్చసద్యః ప్రత్యయవేతవః"

"పదిమంది చూస్తుండగా జపమాల త్రిప్పటం. పది మందిలో కూర్చొని కన్నులు మూసుకొని జపం చేస్తున్నట్లు నటించడం. మధ్య మధ్యలో కన్నులు తెరవటం వంటివి "ధంభరీతి" అని చెప్పారు. ఇలాంటివి ఎంతకాలం సాగుతాయి అంటే

"ధంభుని నిత్య కార్యక్రమాలను చూచి చొంగ గార్చుకొనే వారున్నంతవరకు సాగుతునే ఉంటవి. చూచే వాడులేక పోయేసరికి సర్వకార్యక్రమాలు సంక్షిప్తములై పోతవి. ఏది ఏమైనా "కాకికి శోభించునా నెమలి ఈకలు తగిలించినా" రంగులు ఒక్కటిగానున్నా కోయిలలా కాకి కూయునా? వేషమేసినంత మాత్రాన రూపమొక్కటి యగునా?



ఉల్లి ఉల్లే ............... మల్లి మల్లే..
ఉప్పు ఉప్పే..............కప్పురంబు కప్పురంబే
తెలుసుకొని మలసుకుంటే అసలైన "గురుచరణ సన్నిధి" లభించగలదు - లేదంటే లేనేలేదు.

రేపల్లె 15-12-2000

డా|| S. సాయివరప్రసాదరావు, రీడర్